# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 268 | వరంగల్ | శనివారం, 25 జూలై 2026 | పేజీలు : 02



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745







## ప్రత్యామ్నాయ పంటల సాగును

# ఉద్యమంలా చేపట్టాలి

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

### జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సీఎస్ వెల్లడి

**హైదరాబాద్, జనగామ, పాలకుర్తి వాణి :** రాష్ట్రంలో నెలకొన్న సూపర్ ఎల్‌నినో పరిస్థితులను అవకాశంగా మలుచుకొని రైతులను ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు విస్తృతంగా మళ్లించాలని, అదే సమయంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫాంలను నిర్ణీత గడువులో నాణ్యతతో అందించేలా జిల్లా యంత్రాంగం ప్రత్యేక కార్యాచరణతో పనిచేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిశోర్ , సెర్ప్ సీఈవో దివ్య, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ తో కలిసి పాఠశాల యూనిఫాంల కుట్టు పనుల పురోగతి, సీజనల్ పరిస్థితులు, ప్రత్యామ్నాయ పంటల ప్రోత్సాహంపై జిల్లా కలె




క్టర్లతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) నుంచి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వానికి పంటల వైవిధ్యీకరణ అత్యంత ముఖ్యమైన అజెండా అని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డీఓ గోపీరాం, కిరణ్ ప్రకాష్,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి భాస్కర్, విద్యా శాఖ ఏడీ శ్రీనివాస్, మునిసిపల్ కమిషనర్లు రాజశేఖర్ రెడ్డి, రాధా కృష్ణ, సీపీఓ చినకోట్యా నాయక్, అదనపు పీడీలు నూరుద్దీన్, సూరి, ఇతర సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు స్నేహితుల మృతి

- **ఆగి ఉన్న లారీని ఢీకొన్న ద్విచక్ర వాహనం**

**పాలకుర్తి, పాలకుర్తి వాణి:** జనగామ జిల్లా పాలకుర్తి మండలం బమ్మెర శివారులో ఆగి ఉన్న లారిని బైక్ పై వెళ్తున్న ఇద్దరు యువకులు చీకటిని గమనించలేక ఢీకొన్నారు. ఈ సంఘటనలో నర్సింగాపురం తండాకు చెందిన తిరుపతి (35), నరేందర్ (28) స్నేహితులు తనువు చాలించారు. లోకాన్ని విడిచి వెళ్లిపోయారు. గురువారం రాత్రి 11 గంటల వరకు ఒకరినొకరు ఆప్యాయంగా.. ప్రేమగా.. పాలకుర్తిలో మాట్లాడుకుని ఇంటికెళ్లే క్రమంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. తండాలో విషాద ఛాయలు అమ్ముకున్నాయి. రోడ్డు ప్రమాద ఘటన స్థలాన్ని ఏసీపీ అంబటి నర్సయ్య పరిశీలించారు. సీఐ జనకిరామ్ రెడ్డి, SI పవన్ కుమార్ లను ప్రమాదానికి సంబంధించిన వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. సంఘటన జరిగిన తీరును, రహదారి పరిస్థితులను, వాహనాల స్థానాలను పరిశీలించి, ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ చేపట్టాలని దర్యాప్తు అధికారులను ఆదేశించారు.

## సీపీఐ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి



**పాలకుర్తి టౌన్, పాలకుర్తి వాణి :** సిపిఐ ఎం ఎల్ లిబరేషన్, పౌర వేదిక ఆధ్వర్యంలో తహసీల్దార్ సరస్వతికి నాయకులు, పలువురు వక్తలు వినతి పత్రం అందజేశారు. ఢిల్లీలో విద్యార్థులపై దాడి కి పాల్పడిన పోలీసుల మీద కేసులు పెట్టాలని నినాదాలు చేశారు. నిట్ పేపర్ లీక్ కు భాద్యత వహించి కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని పలువురు వక్తలు కోరారు. కేంద్ర సర్కార్ చొరవ తీసుకోవాలని తెలిపారు.

## మాథ్స్‌లో ఒక్కరూ కూడా ఫెయిల్ కాకూడదు

- **జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**జనగామ, పాలకుర్తి వాణి :** గణితం ప్రత్యేకమైన సబ్జెక్ట్ అని, ఈ విద్యా సంవత్సరంలో మాథ్స్‌లో ఒక్క విద్యార్థి కూడా ఫెయిల్ కాకుండా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధతో బోధించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. శుక్రవారం లింగాల ఘనపురం మండలం నెల్లుట్ల జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న సమగ్ర ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి, పరిశీలించారు. ఆధునిక బోధన-అభ్యాసన పద్ధతులపై జరుగుతున్న శిక్షణలో పాల్గొన్న గణిత ఉపాధ్యాయులతో నేరుగా మాట్లాడి, పలు సూచనలు చేశారు. ఉపాధ్యాయులకు ఆల్జీబ్రా, లాగరిథమ్స్, పాలినామియల్ ఈక్వేషన్స్‌కు సంబంధించిన సమస్యలను ఇచ్చి, వాటి పరిష్కార విధానాన్ని వివరించాలని సూచించారు.

## టీఆర్పీ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్

**పాలకుర్తి వాణి, జనగామ :** ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆదేశాల మేరకు, జనగామ జిల్లా అధ్యక్షులు కట్ల సదానందం ముదిరాజ్ సూచనలతో జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు వెంపటి అజయ్ ఆధ్వర్యంలో నీట్ పేపర్ లీకేజీలకు వ్యతిరేకంగా నిర్వహించిన నిరసన కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ పాల్గొని సంఘీభావం తెలిపింది. మరియు విద్యాసంస్థలు బంద్ విజయంతగానిర్వహించడం జరిగింది. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న లీకేజీ వ్యవస్థపై కఠిన చర్యలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. విద్యార్థుల హక్కుల కోసం, పారదర్శకమైన పరీక్షా విధానం కోసం టీఆర్పీ నిరంతరం పోరాడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎండీ సల్మాన్, బాలశివుడు తదితర నాయకులు పాల్గొన్నారు.





Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341